www.eenadupratibha.net

# ఏపీ టెట్

## పేపర్ - I మోడల్ పేపర్

సమయం: **2** గం. **30** ని. మార్కులు: **150**

## CHILD DEVELOPMENT AND PEDAGOGY

**1.** కిందివాటిలో కౌమార దశకు సంబంధించి సరికాని వాక్యం.

1) ఈ దశలోనివారు ఉద్వేగ అస్థిరతను ప్రదర్శిస్తారు.

2) భిన్న లైంగిక వ్యక్తుల పట్ల ఆసక్తిని చూపుతారు.

3) సాధారణ ఉత్తేజాన్ని వ్యక్తపరుస్తారు.

4) ఒత్తిడి, ప్రయాస, కలత, తగాదాలతో కూడుకున్నది.

**2.** రెండో తరగతిలోని ఒక బాలుడు తరచుగా పాఠశాలకు రావడానికి అయిష్టాన్ని ప్రదర్శిస్తూ తల్లిదండ్రుల ముందు హఠం చేస్తున్నాడు. అయితే అతడిలోని ఈ సమస్య కింది ఏ రంగానికి చెందింది?

1) జ్ఞానాత్మక 2) భావావేశ

3) మానసిక చలనాత్మక 4) నిష్క్రియాత్మక

**3.** పియాజె ప్రకారం ........

1) బాలుడు ప్రాణం లేని వస్తువులకు ప్రాణం ఆపాదించడమే ప్రతిభాసాత్మకం.

2) ఒక వస్తువు ఆకారం, స్థితిని మార్చినా దాని గుణం మారదు – ఏకమితి

3) శిశువుకు బరువు, డబ్బు లాంటి భావనలు పూర్వ ప్రచాలక దశలో ఏర్పడతాయి.

4) శిశువు సరళ చలనాత్మక కృత్యాలకు జ్ఞానేంద్రియ చాలక దశలో అధిక ప్రాధాన్యాన్ని చూపుతాడు.

**4.** నవజాత శిశువు బరువు ఏ వయసుకు రెండింతలు పెరిగే అవకాశం ఉంది?

1) మొదటి 5 లేదా 6 నెలలకు

2) మొదటి సంవత్సరం చివరినాటికి

3) 2వ సంవత్సరం చివరినాటికి

4) పూర్వ బాల్యదశ చివరికి

**5.** కిందివాటిలో తిర్యక్ పద్ధతికి సంబంధించని అంశం

1) విజాతీయులపై పరిశోధన ఉంటుంది.

2) తక్కువ కాలంలో పరిశోధన జరుగుతుంది.

3) ఫలితాలను ఆలస్యంగా వెల్లడిస్తారు.

4) అన్నీ

**6.** పరిసరాల నుంచి అలవడిన అలవాట్లు విద్యార్థుల విద్యాసాధనపై ప్రభావితం చూపడాన్ని పరిశీలించిన ఒక ఉపాధ్యాయుడు వారి అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాడు. అయితే ఇందులో అలవాట్లు అనేవి ఏ రకమైన చరం?

1) స్వతంత్ర చరం 2) జోక్య చరం 3) పరతంత్ర చరం 4) మధ్యస్థ చరం

www.eenadupratibha.net

**7.** కింద పేర్కొన్న అభ్యసనా సిద్ధాంతాల్లో సరైన భావన కానిది?

1) ఏ అంశాన్నైనా, ఏ వయసు వారికైనా, ఏదో ఒక పద్ధతిలో బోధించవచ్చు అనేది బ్రూనర్ శిక్షణా సిద్ధాంతం.

2) అభ్యసనా సిద్ధాంతాల్లో పునర్బలనం/ఫలితానికి అధిక ప్రాధాన్యం ఇచ్చింది శాస్త్రీయ నిబంధన.

3) చలన కౌశలాలకు అధిక ప్రాధాన్యం విజయపథ వరణరీతి సిద్ధాంతంలో థారన్‌డైక్ కల్పించాడు.

4) పరిశీలనకు అధిక ప్రాధాన్యాన్ని ఇచ్చినవారు ఆల్బర్ట్ బందూరా.

**8.** 'ది ప్రాసెస్ ఆఫ్ ఎడ్యుకేషన్' గ్రంథ రచయిత

1) ఆల్బర్ట్ బందూరా 2) వైగాట్‌స్కీ 3) కర్ట్‌లెవిన్ 4) బ్రూనర్

**9.** తరగతి గదికి నాయకుడిగా నియమితుడైన పునీత్ తనకు కల్పించిన హోదాను నిలబెట్టుకోవడానికి ఒత్తిడితో కష్టపడి ప్రయత్నిస్తున్నాడు. దీనికి కారణం తన నిష్పాదన తగ్గితే నాయకత్వం హోదా ఉండదని ఉపాధ్యాయుడు హెచ్చరించడమే. అయితే ఇందులో పునీత్ అనే బాలుడిని ఒత్తిడికి గురిచేస్తున్న పునర్బలనం

1) సాధారణ పునర్బలనం 2) ధనాత్మక పునర్బలనం

3) ఋణాత్మక పునర్బలనం 4) ప్రాథమిక పునర్బలనం

**10.** మోహిత్ అనే బాలుడు తన స్నేహితుడికి చెస్ ఆడటం నేర్పించాడు. దీనితో ఆ బాలుడు చెస్‌లో మంచి నిష్పాదనను పొందాడు. ఈ ప్రక్రియలో జరిగిన అభ్యసనా బదలాయింపు

1) శూన్య బదలాయింపు 2) అనుకూల బదలాయింపు

3) ప్రతికూల బదలాయింపు 4) ద్విపార్శ్వ బదలాయింపు

**11.** ఉపాధ్యాయుడు 4వ తరగతి తెలుగు వాచకంలోని ఒక కథను విద్యార్థులకు బోధించి, అదే విషయాన్ని విద్యార్థులతో తమ స్నేహితులకు చెప్పించాడు. ఈ ప్రక్రియలో ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో దేన్ని మాపనం చేశాడు?

1) అభ్యసనం 2) పునఃస్మరణ

3) పునరభ్యసనం 4) గుర్తింపు

**12.** బహుమతులు, దండన, పునర్బలనాలతో సంబంధం లేకుండా దేని ప్రకారం పిల్లలు తమ ప్రపంచాన్ని అన్వేషించి తమలోని ప్రజ్ఞ, అనుభవాల ద్వారా అభ్యసనాన్ని పొందుతారు?

1) నిర్మాణాత్మక వాదం 2) సంసర్గ వాదం

3) మనోసాంఘిక వాదం 4) మనోవిశ్లేషణా వాదం

**13.** ఒక బాలుడు తరగతి గదిలో కొంత మంది విద్యార్థులు తనను హేళన చేస్తున్నారని అనాసక్తితో పాఠశాలకు వెళ్లడం లేదు. ఈ ప్రక్రియను శాస్త్రీయ నిబంధనలో ఏ నియమంగా చెప్పవచ్చు?

1) ఉద్దీపనా సామాన్యీకరణ నియమం 2) విరమణ నియమం

3) విచక్షణా నియమం 4) అయత్నసిద్ధస్వాస్థ్యం

**14.** విద్యార్థుల అభ్యసనా ప్రక్రియలో అతి అభ్యసనం దేనికి దారితీస్తుంది?

ఎ. స్మృతిని పెంచుతుంది బి. అనాసక్తిని కలిగిస్తుంది

సి. ప్రావీణ్యాన్ని పెంచుతుంది డి. అభ్యసనాన్ని పటిష్ఠం చేస్తుంది

ఇ. నూతన ఆలోచనలను తగ్గిస్తుంది

1) ఎ, బి, డి సరైనవి 2) ఎ, సి, డి సరైనవి

3) ఎ, సి, ఇ సరైనవి 4) బి, డి, ఇ సరైనవి

**15.** కిందివాటిలో ప్రజ్ఞకు సంబంధించి సరికానిది

1) అమూర్త చింతనా సామర్థ్యం

2) నూతన పరిస్థితులకు సర్దుబాటు చేసుకోవడం

3) శారీరకంగా దృఢంగా తయారవడం

4) పరస్పర సంబంధాలు చూడగలగడం

**16.** కొంతమంది అధ్యాపకుల బృందం విద్యార్థుల కోసం ఒక పరీక్షా పత్రాన్ని తయారుచేసింది. ఈ ప్రక్రియలో కఠినతా స్థాయిని అనుసరించి భారత్వ పట్టికను రూపొందించడంలో ఏ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలి?

1) వ్యక్తి అంతర్గత 2) వ్యక్త్యంతర భేదాలు

3) సహజ సామర్థ్యాలు 4) వైఖరులు

**17.** థారన్‌డైక్ బహుకారక సిద్ధాంతంలో ప్రజ్ఞలో నాలుగు కారకాలు పని చేస్తాయని పేర్కొన్నాడు. ఆయన రూపొందించిన CAVD పరీక్షలో 'A' దేన్ని సూచిస్తుంది?

1) అంకెల శ్రేణి 2) అంకగణితం 3) అసమంజసాలు 4) అవబోధం

**18.** 'ఫ్రేమ్స్ ఆఫ్ మైండ్: ది థియరీ ఆఫ్ మల్టిపుల్ ఇంటెలిజెన్సెస్' గ్రంథ రచయిత

1) గార్డెనర్ 2) గోల్‌మన్ 3) థారన్‌డైక్ 4) థర్‌స్టన్

**19.** 1916లో రూపొందించిన 'స్టాన్‌ఫర్డ్ బినే ప్రజ్ఞామాపని'ని ఎవరు, ఎన్ని అంశాలతో తయారుచేశారు?

1) స్టాన్‌ఫర్డ్, 30 అంశాలు 2) బినే, 90 అంశాలు

3) మెర్రి, 129 అంశాలు 4) టెర్మన్, 90 అంశాలు

**20.** సాంఘిక అంతరాల వైఖరి మాపనిని రూపొందించినవారు

1) బొగార్డెస్ 2) గట్‌మన్ 3) లైకర్ట్ 4) థర్‌స్టన్

**21.** కిందివాటిలో మూర్తిమత్వానికి సంబంధించి సరికాని అంశం

1) పిల్లలకు మూర్తిమత్వాన్ని ఆపాదించలేం

2) మూర్తిమత్వం గతిశీలమైంది

3) మూర్తిమత్వం వ్యక్తి గమ్య నిర్దేశితమైంది

4) మూర్తిమత్వం స్తబ్దమైన భావన

**22.** వ్యక్తి మూర్తిమత్వాన్ని ప్రభావితం చేసే థైరాక్సిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి

1) అధివృక్క గ్రంథి 2) అవటు గ్రంథి 3) జఠర గ్రంథి 4) పీయూష గ్రంథి

**23.** వ్యక్తిలోని మౌనస్వభావి, సాహసి, ఆశావాది, పిసినారి, వదరబోతు లాంటి శాశ్వత లక్షణాంశ ఉపగమాలను గురించి వివరించిన శాస్త్రవేత్త ఎవరు?

1) ఎరిక్‌సన్ 2) హిప్పోక్రటస్ 3) ఐసెంక్ 4) యాంగ్

**24.** వ్యక్తిలో మానసిక విలువల ఆధారంగా మూర్తిమత్వాన్ని వివరించిన రూపక సిద్ధాంతానికి చెందిన మనోవైజ్ఞానిక శాస్త్రవేత్త

1) కార్ల్‌యాంగ్ 2) స్ప్రాంగర్ 3) షెల్డన్ 4) క్రెష్మర్

**25.** విద్యాహక్కు చట్టం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?

1) 2009, జనవరి 26 2) 2010, ఏప్రిల్ 1

3) 2009, ఆగస్టు 15 4) 2010, జనవరి 1

**26.** జాతీయ పాఠ్య ప్రణాళికా చట్రం – 2005 లోని భావాలన్నింటినీ కింది ఏ వాదాన్ని అనుసరించి తయారుచేశారు?

1) కార్యాత్మక వాదం 2) సంసర్గ వాదం 3) గెస్టాల్ట్ వాదం 4) మానవతా వాదం

**27.** సహాయార్థ మంత్రణాన్ని ఎవరు రూపొందించారు?

1) కార్ల్‌రోజర్స్ 2) విలియంసన్ 3) ఎఫ్.సి. థార్న్ 4) పియర్సన్

**28.** కిందివాటిలో బుద్ధిమాంద్యులకు విద్యను కల్పించే పద్ధతి

1) క్రమేణ అస్థిత్వం 2) ఆకృతీకరణం 3) గొలుసు విధానం 4) అన్నీ

**29.** పిల్లల అభ్యసన సాధనను గమనించాలనుకున్న ఒక ఉపాధ్యాయుడు స్లిప్‌టెస్ట్‌ను క్రమంగా నిర్వహిస్తున్నాడు. నిరంతర సమగ్ర మూల్యాంకనంలో ఈ పరీక్షను ఏమంటారు?

1) సంగ్రహణాత్మక మూల్యాంకనం 2) వార్షిక మూల్యాంకనం

3) నిర్మాణాత్మక మూల్యాంకనం 4) అన్నీ

**30.** RTE ప్రకారం విద్యా ఖర్చును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచుకోవాలని తెలిపే సెక్షన్

1) సెక్షన్ 17 2) సెక్షన్ 27 3) సెక్షన్ 18 4) సెక్షన్ 7

## LANGUAGE - I (TELUGU)

**31.** తెలుగులో వెలువడిన మొదటి చంపూ రామాయణం

1) రంగనాథ రామాణం 2) నిర్వచనోత్తర రామాయణం

3) మొల్ల రామాయణం 4) భాస్కర రామాయణం

**32.** 'శారద లేఖలు' ఏ పత్రికలో ప్రచురించారు?

1) గృహలక్ష్మి 2) తెలుగు 3) ప్రబుద్ధాంధ్ర 4) ఆంధ్రభూమి

**33.** వైనతేయుడు అంటే

1) విశ్వామిత్రుడు 2) హనుమంతుడు 3) రావణుడు 4) గరుత్మంతుడు

**34.** బ్రహ్మ, విష్ణువు, శివుడు త్రిమూర్తులను సూచించే పదం

1) గురువు 2) చతుర్ముఖుడు 3) జనకుడు 4) ధాత

**35.** కిందివాటిలో 'శరధి' అనే పదానికి పర్యాయపదం కానిది

1) కడలి 2) అంబుధి 3) పయోధరం 4) అబ్ధి

**36.** 'భావ కవితా పితామహుడు' అని ఎవరిని అంటారు?

1) రాయప్రోలు సుబ్బారావు 2) కృష్ణశాస్త్రి 3) శ్రీశ్రీ 4) చలం

**37.** ప్రపంచ పుట్టుపూర్వోత్తరాలను తెలిపే పురాణ లక్షణం

1) సర్గ 2) ప్రతిసర్గ 3) వంశం 4) వంశానుచరితం

**38.** 'త్రిలింగ లక్షణ శేషం' అని దేనికి పేరు

1) బాల వ్యాకరణం 2) శబ్దరత్నాకరం 3) ప్రౌఢ వ్యాకరణం 4) విగ్రహతంత్రం

**39.** పురాణాలను వేటితో పోల్చారు?

1) కాంతా సమ్మితాలు 2) ప్రభు సమ్మితాలు

3) మిత్ర సమ్మితాలు 4) శిశు సమ్మితాలు

**40.** 'నవ్వి పోదురు గాక నాకేటి సిగ్గు' అనే గేయ పాదం ఎవరిది?

1) గుర్రం జాషువా 2) గురజాడ అప్పారావు
3) కృష్ణశాస్త్రి 4) వీరేశలింగం

**41.** కథానిక లక్షణాలను ఏ పురాణంలో విపులంగా వివరించారు?

1) అగ్ని 2) వాయు 3) వరాహ 4) విష్ణు

**42.** 'పోతన తెలుగుల పుణ్యపేటి' అని అన్నది ఎవరు?

1) శ్రీశ్రీ 2) శ్రీనాథుడు
3) విశ్వనాథ సత్యనారాయణ 4) చిన్నయసూరి

**43.** రామాయణ, భారత, భాగవతాలను వచన రూపంలో రాసినవారు

1) ఉషశ్రీ 2) ఆరుద్ర 3) కరుణశ్రీ 4) రాయప్రోలు

**44.** కిందివాటిని జతపరచండి.

i) పెన్నేటి పాట a) దువ్వూరి రామిరెడ్డి
ii) విప్రనారాయణ b) విద్వాన్ విశ్వం
iii) విశ్వరూపం c) నండూరి రామమోహన్‌రావు
iv) శివతాండవం d) పానుగంటి లక్ష్మీనరసింహం
v) కృషీవలుడు e) పుట్టపర్తి నారాయణాచార్యులు

1) i-b, ii-d, iii-c, iv-a, v-e 2) i-b, ii-d, iii-a, iv-c, v-e
3) i-b, ii-d, iii-c, iv-e, v-a 4) i-b, ii-a, iii-d, iv-c, v-e

**45.** 'వేంకటేశ్వరాలయం' అనే పదంలోని సంధులు

1) సవర్ణదీర్ఘ సంధి, గుణ సంధి 2) గుణ సంధి, సవర్ణదీర్ఘ సంధి
3) సవర్ణదీర్ఘ సంధి, యణాదేశ సంధి 4) గుణ సంధి, యణాదేశ సంధి

**46.** 'తపః + ఫలం' పదాన్ని కలిపి రాయగా

1) తపోఫలం 2) తపప్ఫలం 3) తపఃఫలం 4) తపపలం

**47.** ఒక వర్ణస్థానంలో మరొక వర్ణం రావడం

1) ఆదేశం 2) ఏకాదేశం 3) ఆగమం 4) వర్ణవ్యత్యయం

**48.** ఉపమానం, ఉపమేయం ఒకే వస్తువు అయితే అది ఏ అలంకారం?

1) దీపకం 2) ఉల్లేఖ 3) క్రమాలంకారం 4) అనన్వయాలంకారం

**49.** 'పొదలి పొదలి చదలఁబొంగారి పొంగారి' ఇది ఏ పద్య పాదం?

1) ద్విపద 2) సీసం 3) ఆటవెలది 4) తేటగీతి

**50.** 'వాక్యంలో చెప్పాల్సింది ఇంకా ఉంది' అనే సందర్భంలో ఏ గుర్తును ఉపయోగిస్తారు?

1) ; 2) " " 3) ........ 4) ,

**51.** కిందివాటిలో మధ్యమ పురుష బహువచన సర్వనామం

1) మీరు 2) ఏమ 3) వారు 4) మేము

**52.** చెంబు, మధుపర్కాలు, వైతాళికుడు

1) అర్థవ్యాకోచం, అర్థసంకోచం, అర్థగ్రామ్యత

2) అర్థసంకోచం, అర్థవ్యాకోచం, అర్థసామ్యత

3) అర్థవ్యాకోచం, అర్థసంకోచం, అర్థసామ్యత

4) అర్థవ్యాకోచం, అర్థసంకోచం, వస్తుపరిణామం

**53.** కిందివాటిలో నిత్య బహువచనాన్ని గుర్తించండి.

1) ఏళ్లు 2) ఇరులు 3) పాలు 4) కాళ్లు

**54.** 'తెలుగు వాక్యం' అనే గ్రంథంలో వాక్యంపై చర్చించిన ఆధునిక రచయిత

1) చేకూరి రామారావు 2) చిన్నయసూరి 3) గోవిందుని రామశాస్త్రి 4) శ్రీశ్రీ

**55.** 'దేశ భవిష్యత్ తరగతి గది నాలుగు గోడల మధ్య రూపుదిద్దుకుంటుంది' అని పేర్కొన్నది

1) విద్యాప్రణాళికా చట్రం – 2005 2) 1986 జాతీయ విద్యావిధానం

3) కొఠారి కమిషన్ 4) విద్యాహక్కు చట్టం – 2009

**56.** మీ ఊరిలోని జిల్లాపరిషత్ పాఠశాలకు పాఠ్యప్రణాళికను అందించేది

1) NCERT 2) SCERT 3) DSC 4) అన్నీ

**57.** గద్యబోధనా సోపాన క్రమంలో మూడోది

1) ప్రవేశం 2) గ్రైహికం 3) పునర్విమర్శ 4) చర్చ

**58.** ఏ లేఖనం వల్ల నాలుగు భాషా నైపుణ్యాలు అలవడుతాయి?

1) దృష్టలేఖనం 2) ఉక్తలేఖనం 3) ఉక్తరచన 4) కాపీ

**59.** గ్రామాల్లో జరిపే ఉత్సవాలు, వేడుకలు అనేవి

1) మనుషులకు ఆనందం కలిగించేవి

2) మన సంస్కృతికి ప్రతిబింబాలు

3) ఎప్పటికీ గుర్తుంచుకునే వేడుకలు

4) అందరినీ ఆహ్వానించడానికి ఉన్నవి

**60.** కిందివాటిలో మాండలికాలకు సంబంధించి సరికాని భావనను గుర్తించండి.

1) ఒక ప్రాంతంలో ఎక్కువ మంది మాట్లాడే భాష.

2) భౌగోళిక పరిస్థితుల ప్రభావం వల్ల కూడా మాండలికాలు ఏర్పడతాయి.

3) మాండలికం అంటే అర్ధమండల భాగం.

4) ప్రతి మాండలికంలోని పదాలు విభిన్న అర్థాన్ని కలిగి ఉంటాయి.

## LANGUAGE - II (ENGLISH)

**61.** **My** mother is a teacher. (Bold part is)

1) Noun 2) Pronoun 3) Adjective 4) Adverb

**62.** He ........ the letter a long back.

1) has been writing 2) wrote 3) writes 4) has written



www.eenadupratibha.net

www.eenadupratibha.net

**63.** Which of the following is correct?

1) I shall call him when he will come.

2) I shall call him when he is coming.

3) I shall call him when he has come.

4) I shall call him when he comes.

**64.** This village is named ......... the donor's surname.

1) for 2) with 3) after 4) on

**65.** There will be a lot of parties..... New year's eve.

1) in 2) at 3) on 4) for

**66.** "Each language chooses its own system of speech sounds and has words for different objects" called ........ feature of language.

1) systematicity 2) arbitrary 3) displacement 4) redundancy

**67.** Telugu ........ in AP and in Telengana.

1) is spoken 2) was spoken 3) speaks 4) spoke

**68.** Some one has stolen my purse (in Passive voice)

1) My purse had been stolen by some one.

2) My purse was stolen.

3) My purse has been stolen.

4) My purse is stolen by someone.

**69.** Your answers satisfied me (in Passive voice)

1) I am satisfied by your answers.

2) I was satisfied with your answers.

3) I was satisfied by your answers.

4) I have been satisfied with your answers.

**70.** Which of the following is incorrect?

1) He has never seen a tiger.

2) I quite agree with you.

3) He carefully does his work.

4) I often have to go to college on foot.

**71.** Find out the synonym of 'Audacious'.

1) Humble 2) Modest 3) Arrogant 4) Genuine

**72.** Listening to poetry, plays on the radio is listening

1) to communicate 2) to evaluate

3) for information 4) for enjoyment

www.eenadupratibha.net

**73.** Prevention is better than cure (Change into Positive Degree)

1) Cure is not so good as prevention

2) Cure doesn't so good as prevention

3) No other cure is not as good as prevention

4) Few cure is as good as prevention

**74.** Which one of the following is correct?

1) She is less junior than him.

2) He is elder than his sister.

3) He is older than his sister.

4) He is the youngest of the two.

**75.** Gulliver's travels ......... written by swift.

1) is 2) has been 3) was 4) were

**76.** Which of the following is correct?

1) No news are good news.

2) He and I has done the work

3) Many a fool think so

4) English as well as Hindi taught here

**77.** You ............ better take along some cash. The restaurant may not accept credit cards.

1) will 2) can 3) had 4) have

**78.** You ............ eat many vegetables if you want to be healthy.

1) should 2) would 3) could 4) must

**79.** How do you address your friend Sreenu?

1) Dear friend 2) My dear friend

3) My dear friend Sreenu 4) Dear Sreenu

**80.** Which one of the following is not a quality of good text book?

1) It provides structure and syllabus for a programmed.

2) Standardizes instruction.

3) Adds variety of learning resources.

4) It has low standard design and uses low cost material.

**81.** Mamatha wrote a message. She did not send it (Same idea)

1) Mamatha wrote a message but she did not send it.

2) Mamatha wrote a message and she did not send it.

3) Mamatha wrote a message so she did not send it.

4) Mamatha neither wrote a message not did she send it.

**82.** Which of the following is correct?

1) She is both kind and compassionate.

2) Either Ravi or Jagan has done the work.

3) I do not care whether you go are stay.

4) Walk fast lest you will miss the train.

**83.** "May you live long", She said

1) She said that I might live long.

2) She told me that I may live long.

3) She wished that I may live long.

4) She wished to live long.

**84.** He is good as well as rich. (Compound form)

1) He is good and rich.

2) He is good therefore he is rich.

3) He is good so he is rich.

4) He is not only good but also rich.

**85.** Karna was a kind man (same idea)

1) Karna was a man with kinldy nature.

2) Karna was a man of kinldy nature.

3) Karna was a man with kind nature.

4) Karna was a man of kind.

**86.** Which of the following is incorrect?

1) The books are kept on the table.

2) The old man was died yesterday.

3) When will the minister go to Delhi?

4) The Monalisa is a unique painting.

**87.** He is a <u>black sheep</u> in our group. (Meaning of underlined)

1) Evaluable man  2) A dark person

3) An unworthy person  4) A funny man

**88.** Nobody likes a person with bad temper.

1) Noun phrase  2) Adjective phrase

3) Adverb phrase  4) Phrase preposition

**89.** The cover of the book should be

1) plain  2) attractive  3) colourful  4) both B and C

www.eenadupratibha.net

**90.** CCE means

1) Compulsory Comprehensive Evaluation

2) Continuous Comprehensive Evaluation

3) Creative Comprehensive Education

4) Contemporary Compulsory Examination

## MATHEMATICS

**91.** $\sqrt{5} = 2.236$ అయితే $\frac{100}{\sqrt{125}}$ విలువ

1) 6.482 2) 12.642 3) 8.944 4) 10.534

**92.** $[\{16 - (5 - \overline{6 - 5})\} + 1]$ విలువ

1) 8 2) 12 3) 16 4) 23

**93.** $\frac{7}{8}$ మీటర్ల పొడవు కలిగిన కడ్డీ రెండు ముక్కలుగా విరిగిపోయింది. ఒక ముక్క $\frac{1}{4}$ మీటర్ల పొడవు ఉంటే రెండో దాని పొడవు ఎంత?

1) $\frac{1}{8}$ 2) $\frac{4}{8}$ 3) $\frac{5}{8}$ 4) $\frac{3}{8}$

**94.** కిందివాటిలో పైథాగరియన్ త్రికాలు కానిది

1) 3, 4, 5 2) 9, 10, 11 3) 6, 8, 10, 4) 8, 15, 17

**95.** 1965 సంఖ్య నుంచి ఏ కనిష్ఠ సంఖ్యను తీసివేస్తే 4తో నిశ్శేషంగా భాగించవచ్చు?

1) 5 2) 1 3) 2 4) 3

**96.** ఒక క్రికెట్ మ్యాచ్‌లో రాజు, రవి పరుగుల నిష్పత్తి 5 : 9. రవి, రమేష్‌ల పరుగుల నిష్పత్తి 6 : 7 అయితే మ్యాచ్‌లో ఎక్కువ పరుగులు చేసింది ఎవరు?

1) రాజు 2) రవి 3) రమేష్ 4) చెప్పడం కష్టం

**97.** ఒక వృత్త వైశాల్యం 19% తగ్గితే దాని వ్యాసార్ధంలోని తగ్గుదల శాతం

1) 8% 2) 9% 3) 10% 4) 19%

**98.** P = రూ. 3200, R = 5%, n = 2 అయితే బారువడ్డీ, చక్రవడ్డీల మధ్య తేడా

1) రూ. 6 2) రూ. 8 3) రూ. 6 $\frac{1}{2}$ 4) రూ. 8 $\frac{1}{2}$

**99.** $a^3 + a^2 - a + 1$ కంటే $a^3 - 2a^2 + a - 1$ ఎంత తక్కువ?

1) $3a^2 - 2a + 2$ 2) $-3a^2 - 2a + 2$ 3) $3a^2 + 2a - 2$ 4) $-3a^2 + 2a - 2$

**100.** ముగ్గురు పురుషులు లేదా అయిదుగురు స్త్రీలు ఒక పనిని 12 రోజుల్లో పూర్తి చేస్తారు. అయితే ఆరుగురు పురుషులు, అయిదుగురు స్త్రీలు కలిసి ఆ పనిని ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారు?

1) 4 2) 10 3) 15 4) 20

**101.** $50^\circ$ యొక్క సంపూరక కోణం $x^\circ$ అయితే దాని విలువ

1) $130^\circ$ 2) $120^\circ$ 3) $300^\circ$ 4) $100^\circ$

**102.** ఒక రుపాయి నాణేనికి గీయగల సౌష్ఠవ రేఖలు ఎన్ని?

1) 0　2) 1　3) అనంతం　4) ఏదీకాదు

**103.** లంబకేంద్రం, పరివృత్తకేంద్రం, గురుత్వ కేంద్రం ఏకీభవిస్తే ఆ త్రిభుజం

1) సమద్విబాహు త్రిభుజం　2) సమబాహు త్రిభుజం

3) విషమబాహు త్రిభుజం　4) లంబకోణ త్రిభుజం

**104.** కిందివాటిలో స్వీకృతం

1) భు.కో.భు　2) లం.క.భు　3) కో.భు.కో　4) భు.భు.భు

**105.** చతురస్రం యొక్క భ్రమణ పరిమాణం

1) 2　2) 4　3) అనంతం　4) 1

**106.** n బేసి సంఖ్యల సగటు

1) n + 1　2) n – 1　3) n(n + 1)　4) n

**107.** సెక్టారులు .............. లో ఉంటాయి.

1) రేఖాచిత్రాలు　2) పట చిత్రాలు

3) చక్రీయ పట చిత్రాలు　4) కమ్మీరేఖా చిత్రాలు

**108.** ఒక దత్తాంశం యొక్క సగటు 7, ప్రతి అంశాన్ని 3తో గుణించి 2 కలుపగా వచ్చే కొత్త ఫలితానికి సగటు

1) 21　2) 12　3) 23　4) 19

**109.** కిందివాటిలో మినహాయింపు తరగతులు

a) 0 – 9, 10 – 19, 20 – 29, .............

b) 0 – 10, 10 – 20, 20 – 30, ................

c) 60 – 65, 65 – 70, 70 – 75, .............

d) 20 – 24, 25 – 29, 30 – 34, .............

1) a, b　2) b, c　3) c, d　4) a, d

**110.** 100 పాఠశాలలున్న ఒక ప్రాంతంలో 60 జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలు ఉన్నాయి. వీటిని చూపే సెక్టారు కోణం

1) 216°　2) 60°　3) 144°　4) 36°

**111.** స్తూపం నిలువు మధ్యచ్ఛేదనం

1) చతురస్రం　2) వృత్తం　3) రాంబస్　4) దీర్ఘచతురస్రం

**112.** 14 సెం.మీ. వ్యాసార్ధం గల వృత్తంలో నిర్మించిన చతురస్ర వైశాల్యం ఎంత?

1) 329 సెం.మీ.$^2$　2) 392 సెం.మీ.$^2$　3) 196 సెం.మీ.$^2$　4) 169 సెం.మీ.$^2$

**113.** ఒక దీర్ఘచతురస్రాకార స్థలం పొడవు 25 మీ., వెడల్పు 15 మీ. దీని చుట్టుకొలతతో సమాన చుట్టుకొలత గల చతురస్రముంటే ఆ దీర్ఘ చతురస్ర, చతురస్ర వైశాల్యాల నిష్పత్తి

1) 25 : 15　2) 16 : 15　3) 15 : 25　4) 15 : 16

**114.** అర్ధవృత్తం చుట్టుకొలత 32.4 సెం.మీ. అయితే వ్యాసం

1) 12.6 సెం.మీ.　2) 15 సెం.మీ.　3) 1.26 సెం.మీ.　4) 13 సెం.మీ.

**115.** కిందివాటిలో ఆగమన పద్ధతి గుణం కానిది

1) భావనోద్భవం నిజ పరిస్థితుల్లో జరుగుతుంది

2) జ్ఞాన నిర్మాణం జరుగుతుంది

3) విషయ శోధన, పరిశోధన జరుగుతుంది

4) కాలాన్ని పొదుపు చేస్తుంది

**116.** పవన్ అనే విద్యార్థికి ఒక యూనిట్ పరీక్షలో సాంఘిక శాస్త్రంలో 24 మార్కులు వచ్చాయి. అయితే ఈ ప్రక్రియను ఏమంటారు?

1) నియోజనం 2) కృత్యం 3) మాపకం 4) మూల్యాంకనం

**117.** ఏ బోధనా పద్ధతిని పునఃబోధనా చక్రం లేదా పునఃబోధనా వలయం అని పిలుస్తారు?

1) స్థూల బోధన 2) సూక్ష్మ బోధన 3) సహసంబంధ బోధన 4) హెర్బార్ట్ బోధన

**118.** గణిత బోధనా పద్ధతుల్లో హెర్బార్షియన్ బోధనా సోపానాల్లో 5వ సోపానం

1) విషయ విశదీకరణం 2) సంసర్గం 3) సాధారణీకరణం 4) అన్వయం

**119.** పాఠ్యాంశ బోధనలో ఏ పద్ధతి విమర్శనాత్మక ఆలోచన గుణాన్ని కలిగి ఉంటుంది?

1) నిగమన పద్ధతి 2) ఆగమన పద్ధతి 3) అన్వేషణా పద్ధతి 4) సంశ్లేషణా పద్ధతి

**120.** రాజు అనే విద్యార్థి ఒక సమస్యను సాధించడానికి నూతన పద్ధతిని సూచించాడు. అయితే తనలో నెరవేరిన లక్ష్యం

1) జ్ఞానం 2) అవగాహన 3) వినియోగం 4) నైపుణ్యం

## ENVIRONMENTAL STUDIES

**121.** స్థానిక మొక్కల విత్తనాలను సేకరించి, భవిష్యత్తులో వినియోగించుకునేందుకు సురక్షితంగా ఉండే పరిస్థితుల్లో నిల్వ ఉంచే పద్ధతిని ఏమంటారు?

1) బీజ పదార్థ సేకరణ 2) వంశావళి పద్ధతి

3) సంకరజాతి సేకరణ 4) వన్యజాతి మొక్కలు

**122.** రైఫిల్ షూటింగ్ విజేత అభినవ్‌బింద్రా ఏ ఒలింపిక్స్‌లో బంగారు పతకాన్ని సాధించాడు?

1) జర్మనీ 2) ఇండియా 3) చైనా 4) బీజింగ్

**123.** ఒక కుటుంబంలో వివాహమైనవారు అదే కుటుంబంతో కలిసి ఉండటాన్ని ఏమంటారు?

1) పెద్ద కుటుంబం 2) వ్యష్టి కుటుంబం

3) సమష్టి కుటుంబం 4) పరిమిత కుటుంబం

**124.** విటమిన్ – డి న్యూనత వల్ల పిల్లల్లో వచ్చే వ్యాధి

1) కోరింత దగ్గు 2) రికెట్స్ 3) రేచీకటి 4) ఎర్రరక్త కణాల క్షీణత

**125.** కాల్షియం కార్బొనేట్ ఏ రంగులో ఉంటుంది?

1) తెలుపు 2) నీలం 3) పసుపు 4) లేత గోధుమ రంగు

**126.** ఒకటి కంటే ఎక్కువ బలాలు ఒకేసారి ప్రయోగిస్తే ఏ బలం దానిపై పని చేస్తుంది?

1) గురుత్వాకర్షణ బలం 2) అభికేంద్ర బలం 3) అపకేంద్ర బలం 4) ఫలిత బలం

**127.** గుడ్లను పెట్టే పెద్ద చేపలను ఏమంటారు?

1) బ్రూడర్లు 2) బ్రీడర్స్ 3) స్పాన్స్ 4) మిల్ట్‌లు

www.eenadupratibha.net

**128.** హైడ్రోలాజికల్ వలయం వేటి మధ్య జరుగుతుంది?

1) నేల – గాలి
2) గాలి – సముద్రం
3) నేల – సముద్రం, వాతావరణం
4) నేల – సముద్రం, గాలి

**129.** మనదేశాన్ని భౌగోళికంగా ఎన్ని నైసర్గిక మండలాలుగా విభజించారు?

1) 5
2) 4
3) 3
4) 6

**130.** మన శరీరంలో హార్మోన్‌లను రక్తంలోకి విడుదల చేసే వ్యవస్థను ఏమంటారు?

1) నాడీ వ్యవస్థ
2) త్వచ వ్యవస్థ
3) కండర వ్యవస్థ
4) అంతస్రావీ వ్యవస్థ

**131.** పుట్టిన శిశువులో హృదయం నిమిషానికి ఎన్నిసార్లు కొట్టుకుంటుంది?

1) 115 – 130
2) 85 – 90
3) 130 – 140
4) 100 – 115

**132.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతిపెద్ద జిల్లాలు

1) అనంతపురం – ప్రకాశం
2) అనంతపురం – శ్రీకాకుళం
3) అనంతపురం – చిత్తూరు
4) చిత్తూరు – ప్రకాశం

**133.** అపహేలి సమయంలో భూమి, సూర్యుడి మధ్య దూరం ఎంత?

1) 150 మిలియన్ కి.మీ.
2) 147 మిలియన్ కి.మీ.
3) 149 మిలియన్ కి.మీ
4) 152 మిలియన్ కి.మీ.

**134.** జోరాస్టర్ మతాన్ని మన దేశంలో ఏమని పిలుస్తారు?

1) పార్శీమతం
2) జైనమతం
3) సిక్కుమతం
4) క్రైస్తవ మతం

**135.** స్థిరంగా ఒకే దిశలో అధిక పీడన ప్రాంతం నుంచి అల్పపీడన ప్రాంతానికి వీచే పవనాలను ఏమంటారు?

1) ప్రపంచ పవనాలు
2) స్థానిక పవనాలు
3) వ్యాపార పవనాలు
4) పశ్చిమ పవనాలు

**136.** భారత వైజ్ఞానిక సంస్థ ఎక్కడ ఉంది?

1) హైదరాబాద్
2) ఢిల్లీ
3) బెంగళూరు
4) శ్రీనగర్

**137.** ప్రపంచంలో అతిపెద్ద దీవుల సముదాయం

1) జపాన్
2) ఇండోనేషియా
3) ఫిలిప్పీన్స్
4) భారత్‌లోని ముఖ్యమైన దీవులు

**138.** వరదల సమయాల్లో శుభ్రమైన నీటిని పొందడానికి ఏం చేయాలి?

1) కదలిక లేని నీటిని వాడాలి
2) క్లోరినేషన్ చేయాలి
3) హలోజిన్ బిళ్లలు వాడాలి
4) వేడిచేసి చల్లార్చిన నీటిని వాడాలి

**139.** ఆస్తిహక్కును రాజ్యాంగ హక్కుగా తొలగించి కేవలం న్యాయహక్కుగా ప్రకటించిన రాజ్యాంగ సవరణ

1) 43వ
2) 42వ
3) 41వ
4) 44వ

**140.** గోల్డెన్ అవర్ అంటే?

1) ప్రమాదం జరిగిన మొదటి గంట చేసే ప్రథమ చికిత్స సమయం.
2) ప్రమాదం జరిగిన వెంటనే చేసే ప్రథమ చికిత్స సమయం.
3) ప్రమాదం జరిగిన వెంటనే డాక్టర్‌ను సంప్రదించే సమయం.
4) ప్రథమ చికిత్స తర్వాత రోగికి భయాన్ని పోగొట్టేందుకు చేసే ప్రయత్నం.

www.eenadupratibha.net

**141.** మతం, కులం, చట్టబద్ధ జీవనోపాధి ఆధారంగా వివక్షతను చూపే ఏ చర్యనైనా అంటరానితనం అంటారని నిర్వచించినవారు

1) ఎస్.సి. బెనర్జీ
2) కె.ఎమ్. మున్షీ
3) రోహిణి కుమార్ చౌదరి
4) ధీరేంద్రనాథ్ దత్త

**142.** ఏ రాజ్యాంగ ప్రకరణను సవరించి ఓటర్ల వయోపరిమితిని 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించారు?

1) 101 2) 342 3) 400 4) 326

**143.** ప్రజ్ఞా నైపుణ్యాలు ఏ రంగానికి చెందినవి?

1) జ్ఞానాత్మతక 2) భావావేశ 3) మానసిక 4) క్రియాత్మక

**144.** గులాబి ఏ వర్గీకరణకు చెందింది?

1) గుల్మాలు 2) పొదలు 3) వృక్షాలు 4) అన్నీ

**145.** సమస్యా పరిష్కార పద్ధతికి జాన్‌డ్యూయి సూచించిన సోపానాల్లో రెండోది

1) సమస్యను గుర్తించడం
2) సమాచారాన్ని సేకరించడం
3) పరికల్పనలు చేయడం
4) సమస్యను నిర్వచించడం

**146.** 'సాంఘిక శాస్త్రం పరిధి చాలా విశాలమైంది' అని ఎవరన్నారు?

1) రూసో 2) నికోలస్ రైట్ 3) జాన్‌రైట్ 4) గాంధీజీ

**147.** జాతీయ విద్యావిధానం – 1986 సూచన మేరకు రూపొందించిన మౌలిక అంశాలు ఏ విద్యా పాఠ్యప్రణాళిక నుంచి చేర్చారు?

1) 1993 – 94 2) 1994 – 95 3) 1995 – 96 4) 1992 – 93

**148.** కిందివాటిలో సిమ్యులేషన్‌కు సంబంధించినది.

1) సైనిక శిక్షణ 2) వ్యోమగాముల శిక్షణ 3) మైక్రోటీచింగ్ 4) టైలర్ శిక్షణ

**149.** బహుమతులు – వృత్తులు అనే మనోవైజ్ఞానిక శిక్షణ ఏ పద్ధతిలోని ముఖ్యాంశం?

1) కిండర్ గార్డెన్ పద్ధతి 2) మాంటిస్సోరి పద్ధతి 3) పియాజె పద్ధతి 4) ఏదీకాదు

**150.** ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికరంగ వృద్ధి రేటును పెంచడానికి మీరు సూచించే చర్యలేవి? అనే ప్రశ్న ఏ లక్ష్యాన్ని పరీక్షిస్తుంది?

1) జ్ఞానం 2) అవగాహన 3) నైపుణ్యం 4) వినియోగం

## సమాధానాలు

1-3; 2-2; 3-4; 4-1; 5-3; 6-1; 7-2; 8-4; 9-3; 10-1; 11-2; 12-1; 13-2; 14-2; 15-3; 16-2; 17-2; 18-1; 19-4; 20-1; 21-4; 22-2; 23-3; 24-2; 25-2; 26-1; 27-1; 28-4; 29-3; 30-4; 31-4; 32-1; 33-4; 34-4; 35-3; 36-1; 37-1; 38-3; 39-3; 40-3; 41-1; 42-3; 43-1; 44-3; 45-2; 46-3; 47-1; 48-4; 49-3; 50-3; 51-1; 52-3; 53-3; 54-1; 55-3; 56-2; 57-3; 58-2; 59-2; 60-3; 61-2; 62-2; 63-4; 64-3; 65-3; 66-2; 67-2; 68-1; 69-2; 70-3; 71-3; 72-4; 73-1; 74-3; 75-3; 76-4; 77-3; 78-1; 79-4; 80-4; 81-1; 82-2; 83-3; 84-4; 85-1; 86-2; 87-3; 88-2; 89-4; 90-2; 91-3; 92-4; 93-3; 94-2; 95-2; 96-3; 97-3; 98-2; 99-1; 100-1; 101-1; 102-3; 103-2; 104-1; 105-2; 106-4; 107-3; 108-3; 109-2; 110-1; 111-4; 112-2; 113-4; 114-1; 115-4; 116-3; 117-2; 118-4; 119-2; 120-3; 121-1; 122-4; 123-3; 124-2; 125-1; 126-4; 127-2; 128-3; 129-4; 130-4; 131-3; 132-1; 133-4; 134-1; 135-1; 136-3; 137-2; 138-3; 139-4; 140-1; 141-3; 142-4; 143-1; 144-2; 145-4; 146-2; 147-1; 148-3; 149-1; 150-4.

**ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీప్రజ్ఞ కాంపిటీటివ్ స్టడీసర్కిల్ నిపుణుల బృందం రూపొందించింది.**

www.eenadupratibha.net